## ః “శ్రీమద్భగవద్గీత” – శ్రీ అన్నమాచార్య సంకీర్తన – 10.12.2020 ః

01. పల్లవి : పిలువరే కృష్ణుని పేరుకొని యింతటాను ।
పొలసి యారగించే ప్రొద్దాయ నిపుడు ॥ ॥ పిలువరే ॥

02. చరణం : వెన్నలారగించబోయి వీధులలో దిరిగీనో ।
యెన్నరాని యమునలో యీదులాడీనో ।
సన్నల సాందీపనితో చదువగ బోయినాడో ।
చిన్నవాడాకలి గొనె చెలులాల యిపుడు ॥ ॥ పిలువరే ॥

03. చరణం : మగువల కాగిళ్ళ మఱచి నిద్దిరించీనో ।
సొగిసి యావుల గాచే చోట నున్నాడో ।
యెగువ నుట్లకెక్కి యింతులకు జిక్కినాడో ।
సగము వేడి కూరలు చల్లనాయ నిపుడు ॥ ॥ పిలువరే ॥

04. చరణం : చెంది నెమలి చుంగుల సింగారించుకొనీనో ।
ఇందునే దేవరవలె ఇంటనున్నాడో ।
అందపు శ్రీ వేంకటేశుడాడివచ్చె నిదెవీడె ।
విందుల మా పొత్తుకు రా వేళాయ నిపుడు ॥ ॥ పిలువరే ॥

- - -